జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :02 పేజీలు 8 వెల : 5 గురువారం 25 సెప్టెంబర్ 2025






## బ్రహ్మోత్సవాలకు వెళుతున్నారా..

తిరుపతిలో ఉండే హోమ్‌స్టేలు, హోటల్స్, లాడ్జీలు ఉండగా.. బోర్డులో ఉండే ధరలకే గదులు కేటాయించాలంటున్నారు పోలీసులు. భక్తులకు తాగునీరు, పార్కింగ్, వాష్‌రూమ్ వెసులు బాటు కల్పించాలంటున్నారు.



# పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు

**విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన**

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు**

తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు.

విజయవాడ: తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్డ గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ– సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు.



# రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

**రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు**

**కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు**

కాకినాడ:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేప ట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనసాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూ టీ– సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనసాపపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ. 11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ. 50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

# రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం

**మండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి: పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు– తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు– చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు– వివరించారు. –క్రై–కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ. 5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.
------



2లో..

# అమరావతిపై వైకాపా కుట్రలు

**మూడు రాజధానుల పేరిట ముక్కలు**

**వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా**

**త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ**



# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

**మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ**

**అసెంబ్లీ కారణంగా ఇప్పడే రాలేపోతున్నా**

**డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

అమరావతి: ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు– చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు– ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు–న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు– జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ– దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ– సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు.



# బంగాళాఖాతంలో అల్పపీడనం

**కోస్తాంధ్రకు వర్షసూచన**

విశాఖపట్నం: ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం ఉత్తర మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 26న బలపడుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం 27వ తేదీన దక్షిణ ఒడిశా – ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం మధ్య ప్రాంతాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ఉపరితల ఆవర్తనం నుండి ద్రోణి దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీ–రియర్ కర్ణాటక వరకు విస్తరించి ఉంది.



2లో..

# హిందూపూరంలో చేనేతలకు భరోసా

**ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ**

**స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు**

**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత**



# పింఛన్‌దారులకు అలర్ట్..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు



న్యూఢిల్లీ: అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## బిజెపి క్రమంగా బలపడుతోంది



హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్
మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

అమరావతి: ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు
వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు- తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

# గ్రూప్-1 విజేతలకు ఊరట



హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు-జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే
నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు



అమరావతి:అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనసభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు
ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు-మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు.
తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్



హైదరాబాద్: గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు

## పించన్‌దారులకు అలర్ట్..

ఆంధ్రప్రదేశ్: అక్టోబర్ నెల పింఛన్లకు సంబంధించి పించన్‌దారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దివ్యాంగ పింఛన్లలో అనర్హులు ఎక్కువమంది ఉన్నారనే అనుమానంతో ప్రభుత్వం ఇటీవల వైకల్య నిర్ధరణ పరీక్షలు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా సదరం ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన ఏపీ ప్రభుత్వం.. దివ్యాంగుల వైకల్య శాతాన్ని పరిశీలించింది. వైద్యులు ఇచ్చిన నివేదికల ఆధారంగా దివ్యాంగ పింఛన్లలోని కొంతమంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. వైకల్య శాతం 40 కంటే తక్కువగా ఉన్నట్లు తేలిన వారికి నోటీసులు అందించారు. దీంతో దివ్యాంగ పింఛన్లు పొందేవారిలో ఆందోళన వ్యక్తమైంది. వైకల్యం ఉన్నప్పటికీ తక్కువ శాతం చూపుతున్నారంటూ ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

ఈ నేపథ్యంలో ఇలాంటి వారికి అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వం.. నోటీసులు అందుకున్నవారిలో 90 శాతానికి పైగా అప్పీలు చేసుకోవటంతో నోటీసులు అందించిన వారందరికీ కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించాలని నిర్ణయించింది. ఆ మేరకు నోటీసులు అందుకున్న లబ్ధిదారులకు కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించారు. ఇక దివ్యాంగ పింఛన్ల జాబితాలో ఉంటూ నోటీసులు అందుకున్న వారిలో ఎవరైనా వృద్ధులు, వితంతువుల కేటగిరీలోకి వచ్చే వారుంటే.. అలాంటి వారిని ఆయా పింఛన్ల రకంలోకి మార్చి పింఛన్ల ఇవ్వాలని కూడా నిర్ణయించారు. అలాంటి వారికి కూడా నోటీసులు ఇచ్చారు. అయితే నోటీసులతో సంబంధం లేకుండా సెప్టెంబర్ నెలలో అందరికీ పింఛన్లు అందగా.. ఇప్పుడు అక్టోబర్ నెల రావటంతో నోటీసులు అందుకున్న వారిలో ఆసక్తి మొదలైంది.

ఈ క్రమంలోనే ఏపీలో పింఛన్లపై కీలక అప్ డేట్ వచ్చింది.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు.

## హిందూపూరంలో చేనేతలకు భరోసా

అమరావతి: హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై
నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు- రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు- సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు- సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు- ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు- మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం



ఖమ్మం: ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బర్స్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బర్స్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
జాతీయం-అంతర్జాతీయం

# పార్వతి దేవి అలంకారంలో శ్రీ ఉమాదేవి


**రాయచోటి, సెప్టెంబర్ 24:**

(ఉదయం ప్రతినిధి) అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పట్టణంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి బుధవారంరాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ చెక్పోస్ట్ శివాలయం వద్ద వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రెండో రోజు శ్రీ ఉమాదేవి అమ్మవారికి ప్రధాన అర్చకులు నటరాజస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పార్వతి దేవి రూపంలో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ పర్యవేక్షకులు అరమాటి శివగంగ రెడ్డి. ఈ సందర్భంగా శివ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా ఆలయంలో దసరా శరన్న రాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు కూడా పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. పది రోజులు పాల్గొ జరిగే అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి, కొలిచే భక్తులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢ విశ్వాసంపార్వతి దేవి అలంకరణలో దర్శనమిస్తున్న ఉమాదేవి



# అత్యంత విశ్వసనీయ సంస్థలలో ఆర్డీటీ( రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సంస్థ ఒకటి.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలోని మల్లెల గ్రూప్స్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ, మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి అధ్యక్షతన సేవ్ ఆర్డిటి అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో గారికి ఆర్డిటిని కాపాడండి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల గారు, జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న గారు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగినేటి నరసన్న గారు, వికలాంగుల హక్కుల రాష్ట్ర నాయకులు బీసీ నాగరాజు గార్లు మాట్లాడుతూ, కుల మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకతీతంగా సామాజిక సేవ చేసే సంస్థలలో అత్యంత విశ్వసనీయమైన సంస్థ ఆర్డిటి సంస్థ. ఈ సంస్థను 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్ గారు స్థాపించడం జరిగింది. ఈ సమస్త యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం పనిచేయడం.

ఆర్డిటి అనేది పేద దళిత వికలాంగ మహిళ రైతు వర్గాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఆర్డిటి అనేది గత 56 సంవత్సరాల నుండి కుల మతాలకతీతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సుమారుగా 3800-4000 గ్రామాలలో సేవలందిస్తుంది. అంతేకాదు సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు అనేక రకాలుగా విద్య పరంగా, వైద్య పరంగా, వ్యవసాయపరంగా, వ్యాపార పరంగా గృహ నిర్మాణ పరంగా వృత్తిపరంగా స్పోర్ట్స్ పరంగా ఇలా అనేక రకాలుగా లబ్ధి పొందాయి ఐదు లక్షల కుటుంబాలు.

ఇలాంటి అత్యంత విశ్వసనీయ సంస్థకు ప్రస్తుతం ఎఫ్ సి ఆర్ ఏ చట్టం ద్వారా కొన్ని సమస్యలు సవాలు ఎదురయ్యాయి. ఈ ఎఫ్ సి ఆర్ ఏ( ఎఫ్ సి ఆర్ ఏ) చట్టం భారతదేశంలోని విదేశీ ఫండ్స్ పొందే వ్యక్తులు, సంస్థలు, ఎన్జీవోస్ మొదలైన వాటిని నియంత్రణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే చట్టమే ఎఫ్ సి ఆర్ ఏ(%ఖీజ=ూ). % అయితే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నటువంటి, ఎఫ్ సి ఆర్ ఏ నిబంధనల ప్రకారం ఆర్డిటి సంస్థకు ఏకకాలంలో అనుమతులు లభించే విధంగా చర్యలు తీసుకుని సహకరించి, రాష్ట్రంలో ఆర్డిటి సంస్థ ఇంకా మెరుగైన సేవలు అందించడానికి మార్గం సులభతరం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, బిజెపి రాష్ట్ర నాయకులను, కోరడమైనది.

అంతేకాక ఈ ఆర్డిటి సంస్థకు ఎదురైన సమస్య లు పట్ల రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ గారు కేంద్రంతో మాట్లాడ్డం కూడా జరిగింది. అయినప్పటికిని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయలేదు. కావున ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆర్డిటి సంస్థ ను కాపాడాలని, ఎఫ్ సి ఆర్ ఏ చట్టం నుండి ఆర్డిటి సంస్థకు ఏకకాలంలో అనుమతులు లభించే లాగా కృషి చేయాలని మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో ఎఘనంగా లోక కళ్యాణ మేళా పి.యం.స్వానిధి 2. 0 కార్యక్రమం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద గల గాంధీ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద లోక కళ్యాణ మేళ పి.ఎం.స్వానిధి 2. 0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినదిలి . ఈ కార్యక్రమానికి ప్రముఖులు వైయస్సార్ కడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి విక్రయదారులు ,చిన్న వ్యాపారస్తుల అభివృద్ధి కోసం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందన్నారులి ఈ పథకం వీధి వ్యాపారుల సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తుందిలి వ్యవస్థాపకత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ నైపుణ్యాలు మరియు మార్కెటింగ్పై దృష్టి సారిస్తుంది .భాగస్వామ్యంతో వీధి ఆహార విక్రేతలకు ప్రామాణిక పరిశుభ్రత మరియు ఆహార భద్రత శిక్షణలు నిర్వహించబడతాయిలి . వీధి వ్యాపారులు మరియు వారి కుటుంబాల సమగ్ర సంక్షేమం మరియు అభివృద్ధిని నిర్ధారించడానికి, నెలవారీ లోక్ కళ్యాణ్ మేళాల ద్వారా 'స్వానిధి సే సమృద్ధి' అంశాన్ని మరింత బలోపేతం చేస్తారులి ప్రస్తుతం దీనిని పీఎం స్వానీ ది 2. 0 గా మార్చి మొదటిసారి లోన్ 15, 000 రూపాయలు, రెండవసారి 25, 000/- మూడవసారి 50వేల రూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు . చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారులి ఈకార్యక్రమానికి స్ట్రీట్ వెండింగ్ కమిటీ మెంబర్ లు పట్టణంలోని బ్యాంకర్లు , సీఎంఎం, సి ఓ లు , ఆర్పీలు , మహిళలు ,వీధి వ్యాపారులు ,చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి. ఎం.ఈ.ఓ

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు ఆధార్ సెంటర్ ను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సోమశేఖర్ తెలియజేశారు. సెప్టెంబర్25వ తేదీ బుగ్గన పల్లె గ్రామంలో, సెప్టెంబర్ 26వ తేదీ బేతంచర్ల పట్టణంలోని నాలుగవ సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆధార్ కార్డులో సరిదిద్దుకోవడం అప్డేట్ చేసుకోవడం ఉన్నవాళ్లు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# విద్యకు దూరం కాకూడదనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**అద్దంకి పరిధిలో ఇప్పటికే మూడు వేల సైకిళ్ల పంపిణీ**

**ప్రయాణ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పాలి మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బాపట్ల:-ఉదయం న్యూస్ ప్రతినిధి**



అద్దంకి విద్యార్థులు దూరాభారంతోనే లేక రవాణా సౌకర్యాలు లేకపోవడంతోనే చదువుకు దూరం కాకూడదనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిపి అద్దంకిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముందుగా శ్రీ ప్రకాశం, గొరకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఇరువురు మంత్రులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ బస్సుల కోసం నిరీక్షించడం, తల్లిదండ్రులు స్కూళ్ల వద్దకు వచ్చి వదిలి వెళ్లడం వంటి ఇబ్బందులు ఇకపై ఉండవు అన్నారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి కూడా మంచిది అన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 10 వేల మందికి సైకిళ్లను ఉచితంగా అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అన్ని పనులూ ప్రభుత్వాలు చేయలేవని స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, స్నేహితులు, దాతల సహాయంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రూ.4.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఇప్పటి వరకు 15 భవనాలను నిర్మించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా నెడ్ క్యాప్ సహకారంతో సుమారు వెయ్యి కోట్ల విలువయిన 2 వేల సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు సైకిళ్లు, వికలాంగులకు ట్రైస్కూటర్ల పంపిణీతో వారంతా సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పిల్లల్ని సైకిళ్లపై స్కూళ్లకు పంపించే విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రయాణం చేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ సమయంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకూడదని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి పర్యావరణాన్ని కాపాడండి- నగర పంచాయతీ కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ తెలియజేశారు. బుధవారం నాడు బేతంచర్ల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న పార్కులో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.

# పట్టుదల,దీక్ష,దక్షతలతో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తున్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**




పోటీ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ విద్యార్థులు సాధించడానికి కె.సి.ఆర్ కృషి కారణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయ వనరులు ముందుచూపుతో కె.సి.ఆర్ పెంచడంతో తల్లిదండ్రులు ఆర్థిక వేసలుబాటు వల్ల తమ పిల్లలను ఉన్నత విద్యలవైపు ప్రోత్సహించడం హర్షదాయకం అని అన్నారు. తెలంగాణలో అనతికాలంలోనే ఎం.బి.బి.ఎస్, ఐఐటి ఇంజనీరింగ్ విద్యలలో ర్యాంకులు సాధించారని అన్నారు. ఈరోజు పెద్దగూడెం గ్రామానికి చెందిన బురాన్ స్వామి కుమారుడు హుసేన్ ఎం.బి.బి.ఎస్ మరియు వనపర్తి పట్టణం 22వ వార్డుకు చెందిన చీర్ల కార్తీక్ సాగర్ , ఇటీవల విడుదలైన పీజీ సెట్ ఫలితాల్లో ఎమ్మెస్సీ ఫిజిక్స్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించి విజయం సాధించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసంలో శాలువా తో సన్మానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం స్టార్ రహీం, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ కొండన్న, లక్ష్మీకాంత్ రెడ్డి, మంద రాము, పానుగంటి విజయమోహన్, అంపటి రాము, రఘు, వినోద్, చోటు, కొలమయ్య, విజయబాబు, సాయి

# రమణాశ్రమం లో నవరాత్రి వేడుకలు - 2025 - 3వ రోజు - అన్న పూర్ణ దేవి అమ్మవారి అవతారం


**ఉదయం న్యూస్**





నవరాత్రిలో ఈ పవిత్రమైన రెండవ రోజున, మన ప్రియమైన తల్లి యోగాంబికై అద్భుతమైన అన్న పూర్ణ దేవి రూపంలో అలంకరించబడి ఉండటం చూసినప్పుడు మన హృదయాలు అపారమైన ఆనందం మరియు భక్తితో నిండిపోయాయి. ఈ దైవిక చిత్రణ సమృద్ధి, శ్రేయస్సు మరియు మన జీవితంలోని ప్రతి అంశాన్ని ఆశీర్వదించే లోతైన కృప యొక్క వేడుక.అన్న పూర్ణ దేవి పదం రెండు శక్తివంతమైన చిహ్నాల కలయిక. "గజ" అంటే ఏనుగు, బలం, జ్ఞానం మరియు రాచరికాన్ని సూచిస్తుంది, అయితే "లక్ష్మి" సంపద మరియు అదృష్టాన్ని సూచిస్తుంది. రెండు గంభీరమైన ఏనుగుల చిత్రాలు అర్థవంతంగా ఉంటాయి, ఇది నిరంతర ఆశీర్వాదాల ప్రవాహాన్ని మరియు శ్రేయస్సు మరియు జీవితాన్ని తెచ్చే పోషణ వర్షాలను సూచిస్తుంది.కేవలం భౌతిక సంపదకు మించి, అన్న పూర్ణ లోతైన, మరింత లోతైన శ్రేయస్సును ప్రసాదిస్తుంది. ఆమె ఇచ్చే సంపద గొప్ప సద్గుణాలు - కరుణ, సమగ్రత మరియు దాతృత్వం - ఇది నిజమైన ఆనందం మరియు నెరవేర్పుకు దారితీస్తుంది. ఆమె ఉనికి ఆధ్యాత్మిక సంపద అన్ని నిజమైన విజయాలకు పునాది అని మనకు గుర్తు చేస్తుంది.దైవిక తల్లి యొక్క ఈ పవిత్ర రూపం పురాతన హిందూ ఇతిహాసం సముద్ర మంథనం (విశ్వ మహాసముద్రం మథనం) లో మూలాలను కలిగి ఉంది. ఈ గొప్ప మథనం నుండి, లెక్కలేనన్ని సంపదలు ఉద్భవించాయి మరియు వాటిలో వికసించే కమలంపై కూర్చుని సముద్రం నుండి ఉద్భవించిన అదృష్ట దేవత లక్ష్మి కూడా ఉంది. ఈ మూల కథ నీటి స్వచ్ఛమైన, జీవనాధార శక్తితో ఆమెకు ఉన్న సంబంధాన్ని హైలైట్ చేస్తుంది.కమలం బురదలో అందంగా వికసించినప్పటికీ దాని మలినాలకు తావించబడనట్లే, అన్న పూర్ణ దేవి మనల్ని గొప్ప లక్షణాలను పెంపొందించుకోవడానికి మరియు భౌతిక ప్రపంచంలోని సవాళ్లతో కళంకం చెందకుండా ఉండటానికి ప్రేరేపిస్తుంది.యోగాంబికై తల్లి యొక్క సమృద్ధిగా కృపను పొందడానికి భక్తులందరినీ ఆహ్వానిస్తున్నాము. ఆమె గౌరవార్థం అందించే ప్రత్యేక పూజలు మరియు హారతులలో పాల్గొంటూ భక్తితో ఐక్యమవుదాం. విశ్వాసం మరియు సద్గుణ హృదయంతో, మనం అన్ని రకాల శ్రేయస్సును సాధించగలమనే శాశ్వత సత్యానికి ఆమె ఆశీర్వాదాలు నిదర్శనం.





# మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం...'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్"

**అతను ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు పట్టణం లోని సామజిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్త నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమం డాక్టర్ రాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బిజెపి నాయకురాలు మోమిన్ షబానా మాట్లాడుతు ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ప్రత్యేక కార్యకమాలు 15 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలవంతమైన కుటుంబం తయారవుతుందని సూచించారు. మహిళలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని వారు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ రాయుడు, డాక్టర్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఛాతి, నోటి, గర్భాశయ క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులకు సంబంధించి మహిళలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి అనుమానితులకు ప్రైవేటులో మూడు వేల రూపాయలు ఖరీదైన పరీక్ష ఆత్మకూరు ఆసుపత్రి నందు ఉచితంగా నిర్వహిస్తూ నిర్ధారణ ఆయన అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకుధన్య వాదములు..... బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి. వి.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



మంగళవారంశాసనమండలి లో అర్చక కుటుంబాలకు తల్లికి వందనం పథకం గురించి చర్చించిన జనసేన ఎంఎల్ సి నాగబాబు కు బ్రాహ్మణ చైతన్య వేదిక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఆ సంఘమునంద్యాల జిల్లా అధ్యక్షులు కె .పి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. తల్లికి వందనం పథకం క్రింద ధూప దీప నైవేద్యం కింద ఆర్థిక సహాయం అందుతున్న పూజారుల పిల్లలకు పథకం డబ్బులు రాక పోవడంతో సమస్యను పూజారులు వారి సంఘ నాయకులు గోపాలకృష్ణ ద్వారా బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకుల దృష్టి కి తీసుకురాగా సమస్యను రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్ మరియు ఇతర నాయకుల దృష్టికి తీసుకొని పోయినట్లు తెలిపారు. కార్పొరేషన్ పూర్తి బాడీ ఏర్పాటు జరిగి నందున బ్రాహ్మణ సమస్యలపై ఇక చైర్మన్ దృష్టి సారించాలని కోరారు. గరుడ పథకం కింద దరఖాస్తుచేసుకున్న వారికి 20వేల రూపాయలు మంజూరు చేసేలా చర్యలు తీసు కోవాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఏమైనా బ్రాహ్మణ సమస్య లు శాసనమండలి లో చర్చకు రావడం సంతోష కరమని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి. వి. సుబ్బారావు పేర్కొన్నారు.

# తెలుగు గంగ ఈఈ లపై చర్యలేవి ?

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల. నాగరాజు ఆరోపణ పాములపాడు:-తెలుగు గంగ ఈఈ లపై చర్య లేవి అని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆరోపించారు.

ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు పనుల నిమిత్తం పిఎస్ కే కంపెనీ వారు జుపాడుబంగ్లా మండలంలోని పోతులపాడు మొదులుకొని పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామం వరకు ఉన్నటువంటి తెలుగు గంగ బిలుకును నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు దాదాపు మీటరు ఎత్తున తరలించడానికి తెలుగు గంగ అధికారులతో లక్ష అరవై ఆరువేలు క్యూబిక్ మీటర్లు అనుమతి తీసుకొని మూడు లక్షల క్యూబిక్ మీటర్లు అక్రమంగా తరలించిన గతంలో ఉన్న తెలుగు ఈఈ లు చూసి చూడనట్లుగా వ్యవహరించాడని ఆయన అన్నారు. కొత్తగా వచ్చిన ఈఈ లు కూడా బిల్కును తరలిస్తున్న నియంత్రించడంలో విఫలమయ్యాడని గతంలో వరదలు వచ్చి తెలుగుగంగ బిల్కు అక్కడక్కడ గ్యాపులు ఉండడం వలన వరదలు వచ్చి బన్నూరు, కృష్ణారావు పేట, పాములపాడు, ఎర్రగూడూరు, వేంపెంట గ్రామాలు మునకకు గురయ్యాయని భవిష్యత్తులో వరదలు వస్తే ఈ బిలుకు తోలినందుకు మరింత భారీ నష్టం జరిగే అవకాశం ఉందని ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన పీజీఆర్ఎస్ లో తెలుగు గంగ బిలుకును అక్రమంగా తరలించిన దానిపై విచారించి గతంలో ఉన్న తెలుగుగంగ ఈఈ పై ప్రస్తుతం ఉన్న ఈఈ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి విచారణ చేపట్టలేదని విచారణ చేపడితే గతంలో ఉన్న ఈఈ లు ప్రస్తుతం ఉన్న ఈఈ ల బాగోతం బయటపడుతుందని ఆయన అన్నారు. ఈఈ కి సహకరించిన ఏ ఈలపై, ఏడీలపై వెంటనే విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఈ విషయంపై లోకయుక్త మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హెచ్చరించారు.

# అన్నపూర్ణేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలను నిర్వహించిన భక్తులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా మూడవ రోజున అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం రోజున గిరిగెట్ల గ్రామం లోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు అన్నపూర్ణేశ్వరి దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా అన్నపూర్ణాదేవి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**రాయచోటి, సెప్టెంబర్ 24: (ఉదయం ప్రతినిధి)**




ఎన్ఎస్ఎస్ తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎన్ఎస్ఎస్ లో నేర్పించే క్రమశిక్షణతోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి పట్టణానికి చెందిన నవ్యత క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్.చమర్తి నవ్యత ఎంబిబిఎస్ ఎండి( డెర్మటాలజీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి- శశక్తు పరివార అభియాన్ పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టిందని, వివరిస్తూ ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యకరంగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, మహిళ సాధికారత సాధించినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలోఉంటుందని అభిప్రాయపడ్డారు. పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం యోగ, సమీకృత ఆహారం, రెగ్యులర్ హెల్త్ చెకప్ అంశాలపై సూచనలు సలహాలు వివరించారు. కళాశాల డైరెక్టర్ హీరా రాజపుత్ మాట్లాడుతూ విద్యార్థున దశలో జాతీయ సేవా పథకం ప్రతి విద్యార్థి జీవితాన్ని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ పథకం ద్వారా విద్యార్థుల్లో సేవా గుణాన్ని అలవర్చి, సమాజంలో ఐక్యత ఏర్పరిచి, ఆచార సంప్రదాయాలు పై అవగాహన ఏర్పరిచి గౌరవప్రదమైన పౌరునిగా తీర్చిదిద్దుతుందని వివరించారు. మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలను కల్పించినప్పుడు అన్ని రంగాల్లో దేశం ప్రగతి సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ సభ్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిని మరియు విశిష్ట అతిథిగా హాజరైన ప్రజా చైతన్య సేవా సంఘం అధ్యక్షురాలు తుమ్మల స్వాతిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుఎన్ఎస్ఎస్ సమావేశాన్ని ప్రారంభిస్తున్న అధ్యాపక బృందం

# శిరివెళ్ళలోని పలు ఎరువుల షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




మండల వ్యవసాయ అధికారి ఏవో సుధాకర్: శిరివెళ్ళ:- స్థానిక మండలం పరిధిలో బుధవారం నాడు

ఎరువుల దుకాణాల్లో రికార్డులను పరిశీలించిన : ఏవో సుధాకర్... నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువులను వాడండి %-% రైతులకు సూచన : ఏవో సుధాకర్... రైతులకు ఎరువుల ఉపయోగం , మోతాదు , పద్ధతులు వివరించాలి %-% దుకాణాదారులకు హెచ్చరిక... సరైన మోతాదులో ఉపయోగించడం ద్వారా పంట ఉత్పత్తి పెరుగుతుంది... ఎరువులను తప్పుగా వాడకండి %-% పంటలను కాపాడుకోండి... పంటల ఆరోగ్యం , మట్టినీటి నాణ్యత కాపాడటానికి మాత్రమే సూచించిన మోతాదులో ఉపయోగించాలి...మండల వ్యవసాయ అధికారి ఇ. సుధాకర్...

# ఈ నెల 26న బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో జరిగే "లంబాడీ భేరి"కి వేలాదిగా తరలిరాండి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



లంబాడీలకు కె.సి.ఆర్ అన్నం పెడితే....రేవంత్ రెడ్డి సున్నం పెడుతున్నాడు.అభివృద్ధి చేతకాక కులాల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్ పార్టీ లంబాడీ భేరి సన్నాహక సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించి దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఆదివాసులతో పాటు లంబాడీ హక్కులు కాపాడాలి అని స్పష్టం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కె.సి.ఆర్ లంబాడీల భవిష్యతు కోసం అనేక సంక్షేమ పథకాలు పోడు భూములకు పట్టాలు ప్రత్యేక గ్రామ పంచాయతీల ఏర్పాటు కళ్యాణ లక్ష్మీ,రైతు భరోసా, రైతు బీమా,రైతు రుణ మాఫీతో లంబాడీల రిజర్వేషన్లకు భాగం వాటిల్లకుండా మా హక్కులు కాపాడితే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న మంత్రి సీతక్క ఎస్.టి.జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసులు వేయించాడని తీవ్రంగా ఖండించారు. ఎస్.టి. జాబితా నుండి లంబాడీలను తొలగించాలి అని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగ బి. ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఈ నెల 26న లంబాడీల భేరి నిర్వహిస్తున్నామని లంబాడీలు అధిక సంఖ్యలో తరలివచ్చి మన హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్నికి మద్దతు తెలపాలని .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన సన్నాహక సమావేశములో జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, జాత్రు నాయక్ పిలుపునిచ్చారు ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబాటుతనాన్ని గుర్తించి నాటి అనాటి ప్రధాని ఇందిరమ్మ రిజర్వేషన్లు కల్పిస్తే నేడు వచ్చిన కల్తీ కాంగ్రెస్ నాయకులు లంబాడీలను ఎస్.టి జాబితాను తొలగించాలని చూస్తున్నదని నిప్పులు చెరిగారు.

మా పోరాటం ఆదివాసులకు వ్యతిరేకం కాదని మా రిజర్వేషన్లకు భంగం కలిగించవొద్దని మా పోరాటం అని నాయకులు స్పష్టం చేశారు.లంబాడీల పోరాటానికి మద్దతు ప్రకటించిన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 26న జరిగే లంబాడీల భేరికి రావాలని గిరిజన నాయకుల ఆహ్వానం మేరకు సన్నాహక సమావేశములో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. లంబాడీల నోటికాడి ముద్దను కాంగ్రెస్ పార్టీ లాక్కోవాలని చూస్తుందని దీని బి.ఆర్.ఎస్ పార్టీ సహించదని హెచ్చరించారు. రాష్ట్రములో ఉన్న ఆదివాసులకు తాము వ్యతిరేకం కాదని కానీ గిరిజనులను ఎస్.టి జాబితా నుండి తొలగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడీలు చేసే న్యాయమైనపోరాటానికి మా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నారాయణ నాయక్, టీక్యా నాయక్,కృష్ణా నాయక్,గోపాల్ నాయక్, పీన్యా నాయక్,రమేష్ నాయక్,శ్రీను నాయక్,రాజ్ కుమార్ నాయక్,గోవిందు నాయక్,పెద్దమందడి.కృష్ణా నాయక్,శక్రూ నాయక్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కడప జిల్లా నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కుప్పాల

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా కు నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఎస్పి కార్యాలయం నందు పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు

# మాల్స్ పై ప్రేమ ఎలా చూపిస్తున్నారు ? చిరు వ్యాపారులపై కోపం ఎందుకు చూపిస్తున్నారు ?



**ఉదయం న్యూస్ వనపర్తి**


మున్సిపల్ కమిషనర్ ని ప్రశ్నించిన అఖిలపక్ష ఐక్యవేదిక. అలాగే వేల కోట్ల నిధులు వచ్చాయి అంటున్నారు కొన్ని వార్డులలో రోడ్లే లేవు ఎందుకు? టఫ్ ఐ డి సి నిధులను ఎంత ఖర్చు చేశారు? మిగులు ఎంత? వెంటనే మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేసిన ఐక్యవేదిక. ఈరోజు ఉదయం మున్సిపాలిటీలో కమిషనర్ ని కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక వినతిపత్రం సమర్పిస్తూ, పలు ప్రశ్నలు సంధిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ముఖ్యంగా వనపర్తి లోని షాపింగ్ మాల్స్ ముందు ఎలాంటి పార్కింగ్ సౌకర్యం లేకుండా ఎలా పర్మిషన్ ఇచ్చారని వాటిపై కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, దానికి మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని మాకు లేఖ పంపడం జరిగిందని ఆరు నెలలు అవుతున్నా కూడా చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే వనపర్తి పట్టణంలో టఫ్ ఐడిసి నిధులు పక్కదారు పట్టిస్తున్నారని చాలా కాలనీలలో (2,4,6,8,9,12,13,30) వార్డులలో సమస్యలు అలాగే ఉన్నాయని వర్షం పడితే రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని మిగిలిన డబ్బులను రోడ్లు, డ్రైనేజీలు వేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, కొత్త గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ.

**పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు.**

**ఉదయం న్యూస్ వనపర్తి**




GO RT NO 254 ప్రకారం నిధులను విడుదల ప్రభుత్వంఈ నిధుల మంజూరీకి సహకరించిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయి.పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్ల బలోపేతం.

డ్రైనేజీ వ్యవస్థపార్కుల నిర్మాణం మరియు బలోపేతం.పట్టణంలోని కూడళ్ల అభివృద్ధి తో పాటు.పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు మున్సిపల్ నిధులను నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఈ నిధుల మంజూరీకి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రి, జూపల్లి కృష్ణారావు కి వాకిటి శ్రీహరి కి, నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు.GO RT NO 254 ప్రకారం నిధులను విడుదల ప్రభుత్వం.ఈ నిధుల మంజూరీకి సహకరించిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయి.పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్ల బలోపేతం.డ్రైనేజీ వ్యవస్థపార్కుల నిర్మాణం మరియు బలోపేతం.పట్టణంలోని కూడళ్ల అభివృద్ధి తో పాటు. పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు మున్సిపల్ నిధులను నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రైల్వే స్టేషన్ నందు నాకా బంది నిర్వహించిన పోలీసులు

**పెండేకల్ ఆర్.ఎస్ నందు డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు చేసిన పోలీసులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ ఆర్.ఎస్ రైల్వే స్టేషన్ నందు తుగ్గలి, జొన్నగిరి పోలీసులు నాకా బంది ను నిర్వహించారు. గంజాయి,మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డి.ఎస్.పి వెంకటరామయ్య,రూరల్ సీఐ పులి శేఖర్ ల సూచనల మేరకు బుధవారం రోజున తుగ్గలి ఇన్చార్జి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున ఆధ్వర్యంలో పెండేకల్లు ఆర్.ఎస్ ప్లాట్ఫామ్,అనుమానితుల బ్యాగులను,పార్సిల్ కార్యాలయాన్ని వారు తనిఖీ చేశారు.గుత్తి నుండి కర్నూలు కు వెళ్తున్న డెమో రైలును పోలీసు అధికారులు తనిఖీ చేశారు. పార్సిల్ కార్యాలయంలో ఏదైనా పార్సిల్ అనుమానాస్పదంగా ఉన్నా,ఎక్కువ రోజులు పార్సిల్ డెలివరీ కాకుండా ఉంటే అటువంటి సమాచారాన్ని పోలీసులకు సమాచారం అందించాలని వారు తెలియజేశారు.ఎవరైనా నిషేధిత గంజాయి మాదకద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఎవరికైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 సమాచారం అందించాలని,సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే పోలీసు వారు మాదక ద్రవ్యాలపై ఈగల్ టీం,పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పోలీసులు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ పోలీసులు,తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి



**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 24 :**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు గ్రూప్ – 1,2 నోటిఫికేషన్ విడుదల చేయాలని అలాగే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి 18 నెలలు దాటిన ఇంతవరకు ఉద్యోగాల సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం దారణమని అన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మరియు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు భృతి తక్షణమే అందించాలని నిరుద్యోగులు అందరికీ వివిధ నోటిఫికేషన్లకు ఉచితంగా శిక్షణ అందించాలని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్ట్ భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలపై దశల వారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అంజిరెడ్డి, మరియబాబు, పొట్టి పోగు సైదారావు, దయాకర్, అవినాష్, హర్షవర్ధన్, దేవరకొండ గోపి,యు.రాజు, కొయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొన్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు

**మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి నేరుగా సేవలు అందించాలి**

**ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**

**సత్యనారాయణ పురంలో కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ 35వ నూతన బ్రాంచి ప్రారంభం**

**ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్.పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు,కె.డి.సి.సి.బి చైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్**

**విజయవాడ -:(ఉదయం న్యూస్)**

విజయవాడ:సత్యనారాయణపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది. కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంక్ 35వ బ్రాంచిని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు,టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కేడీసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కొత్త బ్రాంచి కార్యకలాపాలను ప్రారంభించారు.ఎంపీ కేశినేని శివనాథ్ స్వయంగా బ్యాంకులోని క్యాష్ కౌంటర్, లాకర్లను ప్రారంభించి సేవలను పరిశీలించారు. బ్రాంచి ప్రారంభోత్సవానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ కు బ్యాంకు అధికారులు ఘన స్వాగతం పలుకగా, చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు, సీఈఓ కె. శ్యామ్ కిషోర్, రీజినల్ మేనేజర్ జాస్తి మురళి, బ్రాంచ్ మేనేజర్ ఎం. లక్ష్మీనారాయణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కొమ్మారెడ్డి పట్టాభి, నెట్టెం రఘురామ్‌లను బ్యాంకు అధికారులు శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. "ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడంలో కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ఎప్పుడూ అగ్రగామిగా నిలుస్తోంది. 35వ బ్రాంచ్‌ను సత్యనారాయణపురంలో ప్రారంభించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.అలాగే ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొన్న కనకమహాలక్ష్మి బ్యాంకు మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి నేరుగా సేవలు అందించాలని ఎంపీ సూచించారు. బ్యాంకు చైర్మన్, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ..బ్యాంకు అభివృద్ధి, ఖాతాదారుల సంతృప్తి, సిబ్బందిలో క్రమశిక్షణను ప్రస్తావించి అభినందించారు. సహకార వ్యవస్థలో బ్యాంకులకు నానాటికి ఆదరణ పెరుగుతుందని, చిరు వ్యాపారులు, రైతులకు చక్కని సేవలు అందుతున్నాయని తెలిపారు. తన నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కనుకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. బ్రాంచి పురోగతికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. కేడీసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ.. కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు గత 26 ఏళ్లుగా సమర్థవంతమైన సేవలు అందిస్తుందని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణతో కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందిస్తుందని తెలిపారు. రుణాల మంజూరు, రికవరీలో మంచి ఫలితాలు సాధిస్తూ, ఖాతాదారుల ఆకాంక్షల మేరకు సేవలందిస్తూ గుర్తింపు పొందాలని ఆయన సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ డిప్యూటీ స్పీకర్లతో డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి భేటీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్‌లి రఘురామ కృష్ణంరాజు బేటి అయిన కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ లిమంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు.

## ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొన్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు

**విజయవాడ -:(ఉదయం న్యూస్)**



మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి నేరుగా సేవలు అందించాలిఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి సత్యనారాయణ పురంలో కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంక్ 35వ నూతన బ్రాంచి ప్రారంభంప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్.పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు,కె.డి.సి.సి.బి చైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ విజయవాడ:సత్యనారాయణపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది. కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంక్ 35వ బ్రాంచిని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు,టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కేడీసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కొత్త బ్రాంచి కార్యకలాపాలను ప్రారంభించారు.ఎంపీ కేశినేని శివనాథ్ స్వయంగా బ్యాంకులోని క్యాష్ కౌంటర్, లాకర్లను ప్రారంభించి సేవలను పరిశీలించారు. బ్రాంచి ప్రారంభోత్సవానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ కు బ్యాంకు అధికారులు ఘన స్వాగతం పలుకగా, చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు, సీఈఓ కె. శ్యామ్ కిషోర్, రీజినల్ మేనేజర్ జాస్తి మురళి, బ్రాంచ్ మేనేజర్ ఎం. లక్ష్మీనారాయణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కొమ్మారెడ్డి పట్టాభి, నెట్టెం రఘురామ్‌లను బ్యాంకు అధికారులు శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. "ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడంలో కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ఎప్పుడూ అగ్రగామిగా నిలుస్తోంది. 35వ బ్రాంచ్‌ను సత్యనారాయణపురంలో ప్రారంభించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.అలాగే ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొన్న కనకమహాలక్ష్మి బ్యాంకు మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి నేరుగా సేవలు అందించాలని ఎంపీ సూచించారు. బ్యాంకు చైర్మన్, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ..బ్యాంకు అభివృద్ధి, ఖాతాదారుల సంతృప్తి, సిబ్బందిలో క్రమశిక్షణను ప్రస్తావించి అభినందించారు. సహకార వ్యవస్థలో బ్యాంకులకు నానాటికి ఆదరణ పెరుగుతుందని, చిరు వ్యాపారులు, రైతులకు చక్కని సేవలు అందుతున్నాయని తెలిపారు. తన నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కనుకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. బ్రాంచి పురోగతికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. కేడీసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ.. కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు గత 26 ఏళ్లుగా సమర్థవంతమైన సేవలు అందిస్తుందని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణతో కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందిస్తుందని తెలిపారు. రుణాల మంజూరు, రికవరీలో మంచి ఫలితాలు సాధిస్తూ, ఖాతాదారుల ఆకాంక్షల మేరకు సేవలందిస్తూ గుర్తింపు పొందాలని ఆయన సూచించారు.

## రుద్రవరం పాములపాడు మధ్యన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బైక్ డీ- ఎన్ఆర్ఈజీఎస్ టిఏ- ఇశ్రాయేలు రాజుకు తీవ్ర గాయాలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు:-పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామ సమీపంలో పాములపాడుకు చెందిన కే.ఇశ్రాయేలు రాజు మిద్తూరు మండల ఉపాధి హామీ ఆఫీసులో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఇంటికి తిరిగి వచ్చే సమయంలో తమిళనాడు టూరిస్ట్ బస్సు ఇతని బైకు ఢీకొట్టడంతో యాక్సిడెంట్ జరిగింది. ఆత్మకూరు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన టూరిస్టు ట్రావెల్స్ టీయన్- 67, బిజడ్ 0433 నెంబరు గల బస్సు రుద్రవరం సమీపంలో అతివేగంగా వచ్చి ఇశ్రాయేలు రాజు బైక్ కి ఢీకొట్టడం జరిగింది. దీనితో ఇశ్రాయేలు రాజుకి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. ఇశ్రాయేలు రాజు ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు పూర్తిగా చెల్లించాలి : ఏపీ గ్రామీణ స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం (సిఐటియు )

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు పూర్తిగా చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశుద్ధ కార్మికుల సంఘం( సిఐటియు ) మండల అధ్యక్ష కార్యదర్శులు జి రాజారావు బి హనుమంతు డిమాండ్ చేశారు బుధవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో మేరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం లేస్తే ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి గ్రామాల్లో ఉన్న మురుగునంత శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులు ( గ్రీన్ అంబాసిడర్ల)కు నెలనెలా సక్రమంగా వేతనాలు అందించడంలో ప్రభుత్వ అధికారులు గ్రామ సర్పంచులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు మండలంలో కొన్ని గ్రామాల్లో 24 నెలలు వేతన బకాయిలు ఉన్నాయని వేతనాలు అందక కార్మికుల కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నారని వారి పట్ల కనికరం చూపాల్సినటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు వేతనాలు చెల్లించకుండా కఠినంగా వ్యవహరించడం తగదన్నారు జిల్లా పంచాయతీ అధికారులు స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలన్నీ పూర్తిగా చెల్లించి రాబోవు ఆరు నెలలకు వేతనాలకు సరిపడా నిధులను అందుబాటులో ఉంచుకోవాలని ఎంపీడీవోలకు,పంచాయతీ కార్యదర్శులకు సర్క్యులర్ జారీ చేసినప్పటికీ.దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదన్నట్లు స్థానికంగా ఉన్న అధికారులు మాత్రం నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు పారిశుద్ధ్య కార్మికులతో వాటర్ వర్క్ ఎలక్ట్రిసిటీ వర్క్ పంచాయతీ ఆఫీసులలో అదనపు పనులను చేయించుకుంటున్నరు కానీ వారి కుటుంబాలు గడవడం కోసం వేతనాలు చెల్లించాలని ఆలోచన మాత్రం లేదని ఆరోపించారు నిత్యం ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు పూర్తిగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు పి. రవి,శ్రీరాములు, శిఖామణి, చెన్నయ్య, సుబ్బన్న, వెంకటేశ్వర్లు, రాజేష్,తదితరులు పాల్గొన్నారు

## రణభేరికి తరలి వెళ్లిన బిఎస్పీ కార్యకర్తలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 24 :**



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దళిత రణభేరీ కార్యక్రమానికి బుధవారం నరసరావుపేట నుండి బీఎస్పీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతంకుమార్ మరియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన దళితరణ బేరి కార్యక్రమానికి పలనాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం నుండి పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు ఆధ్వర్యంలో బయలుదేరిన బిఎస్పీ కార్యకర్తలు తరలి వెళ్లారు.

## సత్తెనపల్లి లో వ్యక్తి దారుణ హత్య



**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 24 :**

సత్తెనపల్లి పట్టణం లోని లక్ష్మీ టాకీస్ వద్ద ఓ టీ స్టాల్ లో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం దారుణ హత్యకు పాల్పడ్డాడు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, మస్తాన్ అనే వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తి అతి కిరాతకంగా దాడి చేశాడని తెలిపారు. రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని స్థానికులు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

## నిరంతరం భక్తుల్లోనే..

**విజయవాడ:- (ఉదయం న్యూస్)**




భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ..

సమస్య ఏదైనా ఉంటే అక్కడికక్కడే సరిదిద్దుతూ..

భక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశదసరా మహోత్సవాలకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయా.. మీకు ఏమైనా ఇబ్బంది ఉందా.. ఇలా భక్తులతో మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చి సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నారు.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ..అప్పుడు ఇప్పుడు అని కాదు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని కాదు.. ప్రతిచోటకు చురుగ్గా కదులుతూ క్యూ లైన్ లలో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సమస్యలు ఏవైనా అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే...అప్పటికప్పుడే... శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను భక్తులు ప్రశంసిస్తున్నారు. ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గించడం... దర్శనానంతరం... లడ్డు ప్రసాదాల.. విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం... అన్న ప్రసాదం నిర్వహించే కేంద్రాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 36 సెక్టార్లలో వందల మంది సిబ్బంది మధ్య సమన్వయం సాధించి మహోత్కృష్టమైన రాష్ట్ర పండుగను అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఏడాది పొడవునా గుర్తుంచుకునేలా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ప్రతి భక్తుడు అభినందించడం విశేషం.

## సింగరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహా వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో పోషణ మహా వేడుకలు సింగరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలు కిషోర్ బాలికలు అందరూ కూడా ఆరోగ్యంగా ఉండడానికి కూరగాయలు ఆకుకూరలు పండ్లు వంటివి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతను దూరం చేయవచ్చు, అదేవిధంగా బిడ్డ పుట్టిన వెంటనే మొదట వచ్చే పసుపు రంగులో ఉండే ముర్రుపాలు బిడ్డకు త్రాగించడం వల్ల ఏడు రకాల ప్రాణాంతక వ్యాధులు బిడ్డ దగ్గరికి చేరకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్యేంతవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలెను వేరే ఏ ఇతర ఆహార పదార్థాలు పెట్టకూడదు. ఏడవ నెల నుంచి బిడ్డకు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని బిడ్డ పెరుగుదలకు అనుగుణంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ ఇవ్వడం వల్ల లోప పోషణ నుండి బిడ్డలు అధిగమించవచ్చు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్ హరిత, హెల్పర్ సుభాషిని, గర్భవతులు శశికళ, లక్ష్మీదేవి, భార్గవి, తేజస్విని, అంజలి, ధనలక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, శివరామిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు, అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ పై ప్రభుత్వం స్పందించాలి: జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ కొనసాగడం ద్వారా డిగ్రీ కళాశాలలో పనిచేసే లెక్చరర్ల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా తెలిపారు. బుధవారం ఎమ్మిగనూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ గారి కార్యాలయం ఎదుట పట్టణంలోని అన్ని డిగ్రీ కళాశాలల అధ్యాపకులు అందరూ కలిసి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బందువల్ల ఇటు ఉన్నతమైన వృత్తిలో కొనసాగుతున్న లెక్చరర్ల కుటుంబాలు రోడ్డున పడుతూ అటు విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకమైన ఉన్నత విద్యను అభ్యసించే డిగ్రీ దశలో బందుల ద్వారా విద్యార్థులు విద్యకు దూరమై విలువైన భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని వెంటనే ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రి గారిని కోరడం జరిగింది. విద్యా సంవత్సరం ప్రారంభంలో అడ్మిషన్లు జరుగుతున్న సందర్భంలో ఈ బంధు జరుగుతున్నందున చాలామంది విద్యార్థులు డిగ్రీ విద్యను వదిలేసే ప్రమాదముంది. తద్వారా భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే బందును విరమించుకునేలా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిద్దరాముడు ఆఫజల్,రాజశేఖర్,పాలరాజ్, ఇర్ఫాన్, ధనుంజయా, స్రవంతి, లక్ష్మి, అర్చన తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద గుమ్మడాపురం లో పోలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

పోలం పిలుస్తుంది లో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి పంటను పరిశీలించారు వాతావరణం చల్లగా ఉండడం కారణంగా తెగులు సోకే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. రైతులు అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 gm%లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. బాక్టీరియాల్ ఆకు ఎండు తెగులు ఎక్కువగా వస్తుందని వాటి నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 %గ్రాం% మరియు ప్లాంటమైసిన్ 1 %gm% లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలియచేశారు. సస్యరక్షణ చర్యలు పాటిస్తేనే రైతుకి అధిక ఆదాయం ఉంటుందని తెలియజేశారు.రబీ 2025-26 నుండి HD BRG / HD Burley / Black Burley Tobacco సాగును ప్రభుత్వం నిషేధించింది అని రైతులు బ్లాక్ బర్ల పొగాకు ప్రోత్సహించారాదు అని తెలియచేసారు. ఈపంట ప్రక్రియను వేగవంతం చేయాలి. రైతులు ఈపంట చేపించుకోవాలి. ఈపంట ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారు అని తెలియచేసారు.రైతులు యూరియా మీద ఆధారపడకుండా నానో యూరియా వేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,రైతులు సేవ సిబ్బంది స్వాతి, గౌరమ్మ,రైతులు పాల్గొన్నారు.

# మట్కా బీటర్ అరెస్ట్

**1650 రూపాయలు స్వాధీనం.**

**జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడిబండ తాండ గ్రామ సరిహద్దులలో పక్కిరప్ప స్వామి గుడి వద్ద బుధవారం రోజున ఉదయం 10 గంటల సమయంలో మట్కా ను రాస్తున్న ప్యాపిలి గ్రామమునకు చెందిన సి. వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు జొన్నగిరి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు. అదేవిధంగా అతని వద్ద నుండి 1650 రూపాయలు మరియు మట్కా చీటీ సీజ్ చేసి సదరు వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.ఎవరైనా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పేకాట గాని,మట్కా గాని నిర్వహిస్తే జొన్నగిరి పోలీస్ వారికి సమాచారం (ఎస్.ఐ 9121101133) తెలియజేయాలని ప్రజలకు ఎస్ఐ తెలియజేశారు.పోలీసులకు సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల తగ్గింపు..సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది.

జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.



## భరోసా ఇచ్చిన టీడీపీ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి మండలం గోడిగనూరు గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ రెడ్డెం దేశంరెడ్డి గారు నిన్నటి రోజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు నిన్న అందుబాటులో లేనందున ఈరోజు అక్కడి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది..టీడీపీ ప్రభుత్వం భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

## ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

కర్నూలు, సెప్టెంబర్ 23:- ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..మంగళవారం ఓర్వకల్ మండలం గుట్టపాడు గ్రామ సమీపంలో ఉన్న జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంట్ వివరాలను యాజమాన్యం, అధికారులను అడిగి తెలుసుకున్నారు.. స్థానికంగా ఎంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని కలెక్టర్ జై రాజ్ ఇస్పత్ యాజమాన్యం తో ఆరా తీశారు. సిఎస్సార్ నిధుల కింద నంద్యాల చెక్ పోస్ట్ వద్ద నిర్మిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం పార్కును అభివృద్ధి చేయాలని కలెక్టర్ జైరాజ్ ఇస్పాత్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.. ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా లో భాగస్వాములు కావాలని, ఈ అంశంపై జిల్లా ఉపాధి కల్పన అధికారితో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు..అనంతరం జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ లో జరుగుతున్న స్టీల్ ఉత్పత్తిని కలెక్టర్ పరిశీలించారు..అంతకు ముందు ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు వద్ద డ్రోన్ హబ్ కు కేటాయించిన 300 ఎకరాలు కేటాయించిన సందర్భంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్, జైరాజ్ ఇస్పాత్ యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్ హిమాన్ను శూక్లా గారిని కలిసిన జనసేన నాయకులు

క్యాన్సర్ బాధిత కుటుంబాల పరిస్థితి దారుణంగా ఉంది గతంలో ఇచ్చే మెడిసిన్ తిరిగి ఇచ్చేందుకు ప్రయత్నించండిజిల్లా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించండికిషోర్ గునుకుల-జనసేనక్యాన్సర్ పేషెంట్ల కు గతంలో ఉచితంగా మెడిసిన్ ఇచ్చే వారు ప్రస్తుతం అది ఇవ్వడం లేదు వాటిని పరిశీలించండి. వైద్య పరీక్షల నిమిత్తం ఖరీదైన యంత్రాలున్నప్పటికీ వాటికి అవసరమైన చిన్న చిన్న పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల జిజిహెచ్ లో కొన్ని పరీక్షలు నిర్వహించలేకున్నారు గమనించగలరు. ప్రభుత్వ హాస్పిటల్ త్రాగునీటి వసతి అందుబాటులో లేదు.లయన్స్ క్లబ్ వారు రెండు లక్షలతో ప్లాంట్ పెట్టినప్పటికీ నిర్వహణ వ్యయం లోపంతో పేషెంట్లకు తాగునీరు అందుబాటులో లేదు దీన్ని సవరించగలరు.ఎయిడ్స్ బాధిత పిల్లలకు హెవీ డోసేజ్ డ్రగ్స్ ఇవ్వడం వల్ల,పేద పిల్లలకి పౌష్టికాహారం సరిపోవడం లేదు,కొన్ని సేవా సంస్థలు అందిస్తున్నారు, అది ప్రభుత్వం తరఫున సివిల్ సప్లైస్ తో చూడండి. పై సమస్యలను నిశితంగా పరిశీలించి వైద్య శాఖతో జరుగు సమావేశం లో చర్చించి సత్వరమే వీటి పరిష్కారం మార్గాలను చూపుతానని తెలిపారు.నూతన కలెక్టర్ గారికి జనసేన పార్టీ తరఫున సత్కరించి, జిల్లాలో పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సీనియర్ నాయకులు మల్లికార్జున్ యాదవ్,కార్యాలయం ఇన్చార్జి జమీర్,రూరల్ నాయకుడు శ్రీపతి రాము,మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఈగి సురేష్,జనసేన నాయకులు బెల్లపు సుధామాదవ్,ఏటూరి రవికుమార్,గుత్తి శ్రీకాంత్, పెనేటి శ్రీకాంత్,హరి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

హైదరాబాద్: కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు.

ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం.

# తెలుగుదేశం పార్టీ కన్వీనర్ల మార్పు


నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు మరియు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య గారు నందికొట్కూరు నియోజకవర్గంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ల మార్పు గురించి తెలియపరచడం జరుగుతున్నది. 1) నందికొట్కూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా %౦%. ఓబుల్ రెడ్డి స్థానంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిగారిని నియమించడం జరిగినది. 2) జూపాడుబంగ్లా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా కడియం వెంకటేశ్వర్లు గారి స్థానంలో గుండ్రెడ్డి మోహన్ రెడ్డిగారిని నియమించడం జరిగినది.

# అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

విజయవాడ విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు.

దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు- తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు- ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

# మాయా బియ్యం





**ఉదయం న్యూస్**

స్టవ్ వెలిగించాల్సిన పనిలేదు. పొయ్యి మీద ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఈ బియ్యాన్ని కేవలం నీళ్లలో వేసి కొంచెం సేపు పక్కన పెడితే చాలు. అన్నం రెడీ. ఇటువంటి మాయ బియ్యం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? అయితే అటువంటి బియ్యం గురించి ఇప్పుడు నేను చెప్తాను మీరు వినండి. ఆ బియ్యం పేరు బొకాసాలు. ఈ బియ్యాన్ని అస్సాం రాష్ట్రంలోని గిరిజన తెగ ప్రజలు ఎక్కువగా వాడుతుంటారు. సైనికులు కూడా వాడుతూ ఉంటారు. ఇటువంటి బియ్యం మాకు కూడా దొరికితే బాగుండు అనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం వినండి వివరాలు చెప్తాను. కరీంనగర్ జిల్లా శ్రీరాములు పల్లికి చెందినటువంటి శ్రీకాంత్ అనే రైతు అస్సాం తో పాటు తొమ్మిది రాష్ట్రాలు తిరిగి ఈ ధాన్యం గురించి తెలుసుకున్నాడు. అతడు ఇప్పుడు తన ఊరిలో ఈ ధాన్యాన్ని సాగు చేస్తున్నాడు. మన రాష్ట్రంలో ఉన్న అనేకమంది రైతులు అతని దగ్గరకు వెళ్లి, ఈ బొకాసాలు అనేటువంటి వరి ధాన్యం విత్తనాలు తెచ్చుకుంటున్నారు. ఈ బియ్యం వండుకోవడానికి స్టవ్ వెలిగించాల్సిన అవసరం లేదు. పోయ్యి మండించవలసిన అవసరం లేదు. ఈ బియ్యాన్ని చన్నీళ్లలో వేస్తే చల్లని అన్నం, వేడి నీళ్లలో వేస్తే వేడి అన్నం వెంటనే రెడీ అయిపోతుంది. ఇంకో కొసమెరుపేంటో తెలుసా అండి.. ఈ అన్నంలో కూర కూడా వేసుకోవలసిన అవసరం లేదు. వట్టి అన్నమే తినొచ్చు.




# ఓజీ ట్రైలర్ వాయిదా

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న 'ఓజీ' ట్రైలర్ వాయిదా పడింది. ఫ్యాన్ బాయ్ సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఓజీ' ట్రైలర్‌ని ఆదివారం విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ట్రైలర్‌ని ఆదివారం సాయంత్రం జరిగే 'ఓజీ కన్సర్ట్' ఈవెంట్లో రిలీజ్ చేస్తామని మేకర్స్ తాజాగా ప్రకటిస్తూ గబ్బర్‌సింగ్‌లోని పవన్ డైలాగ్ వీడియో షేర్ చేశారు. దీంతో మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యారు. ఫ్యాన్స్ మనోభావాలను ఇలా ఆడుకోవడం బాగోలేదంటూ నిర్మాణ సంస్థపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆరేయ్ పాపం రా, మట్టికొట్టుకుపోతార్రా, ఇంకెందుకు రిలీజ్ రోజు థియేటర్లలో వేయండి సరిపోతుంది, ఇది ముందే ఊహించాంలే, మిమ్మల్ని ఏం చేసినా తప్పులేదు' అంటూ రకరకాల కామెంట్లతో తమ ఫ్రస్టేషన్‌ని చూపిస్తున్నారు పవన్ కళ్యాణ్ అభిమానులు.

ఈ హైప్‌తో చచ్చిపోయేలా ఉన్నామంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేయగా.. 'ఫైర్ స్ట్రోమ్', 'సువ్వి సువ్వి', 'గన్స్ అండ్ రోజెస్' పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలిచాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన వాషి యో వాషి పాట గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. జపనీస్ బాషలో పవన్ పలికిన డైలాగులు సోషల్‌మీడియాని ఊపేస్తున్నాయి.

'ఓజీ' సినిమా ప్రమోషన్స్ చూస్తుంటే దిమ్మ తిరిగిపోతుంది. అసలు ఒక్క ప్రెస్ మీట్ కానీ, ఇంటర్వ్యూ గానీ లేకుండానే మేకర్స్ చేస్తోన్న ప్రమోషన్లు చూసి ఇండస్ట్రీ మొత్తం ముక్కున వేలేసుకుంటోంది. కేవలం సోషల్‌మీడియా ద్వారా తాజా పోస్టర్లు, అప్‌డేట్స్ ఇస్తూ హైప్ విపరీతంగా పెంచేస్తున్నారు. సాధారణంగా ఎంత పెద్ద సినిమా అయినా కూడా రిలీజ్‌కి పది రోజుల ముందే ట్రైలర్ రిలీజ్ చేస్తుంటారు. కానీ ఓజీ విషయంలో సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ ఫ్యాన్స్‌లో క్యురియాసిటీని విపరీతంగా పెంచేశారు. అయితే ఆదివారం ఉదయం ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించి ఇప్పుడు మాట తప్పడంతో మేకర్స్‌ని నెటిజన్లు ఏకిపారేస్తున్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఓజీ కన్సర్ట్ పేరుతో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమంలోనే 'ఓజీ' ట్రైలర్‌ని కూడా రిలీజ్ చేయనున్నారు. మరోవైపు 'ఓజీ' టిక్కెట్ల రేట్లు పెంపుతో పాటు ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడంతో 'ఓజీ' తొలిరోజు భారీ కలెక్షన్లు రాబట్టేందుకు సిద్ధమైంది.

# 600 మంది డ్యాన్సర్లతో మాస్ సాంగ్..




నందమూరి బాలకృష్ణ అంటేనే మాస్‌కి మరోపేరు. అందుకే ఆయన్ని గాడ్ ఆఫ్ మాసెస్ అని ముద్దుగా పిలుచుకుంటారు అభిమానులు. ఇటీవల కాలంలో వరుస హిట్లు కొడుతూ బాక్సాఫీస్‌కి పూనకాలు తెప్పిస్తున్నాడు బాలయ్య. ఈ ఏడాది సంక్రాంతికి 'డాకు మహరాజ్'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2'లో నటిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో వీరిద్దరి కాంబోలో సూపర్‌హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. బాలయ్య మాస్ హీరో అయితే.. బోయపాటి మాస్ డైరెక్టర్. వీరిద్దరు కలిశారంటే బాక్సాఫీస్‌కి దబిడి దిబిడే. అందుకే ఈ కాంబోలో మూవీ వస్తుందంటే నందమూరి అభిమానులే కాదు కామన్ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.ప్రస్తుతం వీరి కాంబినేషన్లో వస్తోన్న నాలుగో చిత్రం 'అఖండ 2'. గతంలో వచ్చిన సూపర్‌హిట్ మూవీ 'అఖండ'కి ఇది సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా కాగా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తుండగా బాలకృష్ణ చిన్న కుమార్తె ఎం.తేజస్విని సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు.

'అఖండ 2' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇప్పటికే యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు కీలక సన్నివేశాలు చిత్రీకరణ పూర్తయింది. తాజాగా ప్రత్యేకంగా వేసిన సెట్‌లో 600 డ్యాన్సర్లతో భాను కొరియాగ్రఫీలో బాలకృష్ణపై మాస్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. తన మ్యూజిక్‌తో 'అఖండ' విజయానికి కీలకమైన తమన్ సీక్వెల్‌కి కూడా సంగీతం అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే బాలయ్య కోసం ఆయన ఓ మాస్ ట్యూన్‌ని సెట్ చేశారు. బాలకృష్ణ మాస్ మూమెంట్స్‌తో తమన్ స్వరాలతో సాంగ్ అదిరిపోతుందని యూనిట్ చెబుతోంది. ఈ సాంగ్ థియేటర్లలో కచ్చితంగా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేసింది. బాలకృష్ణ 'అఖండ'కు మించి ఇందులో మరింత ఉగ్రరూపంలో కనిపించనున్నారు.

ఈ చిత్రాన్ని దసరా సందర్భంగా ఈ నెల 25న విడుదల చేస్తామని మేకర్స్ చాలాకాలం క్రితమే అనౌన్స్ చేశారు. అయితే షూటింగ్ ఆలస్యం కావడంతో వాయిదా వేశారు. తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం 'అఖండ 2'ని డిసెంబర్‌లో గానీ, సంక్రాంతికి గానీ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల నిమ్మకూరులో పర్యటించిన బాలయ్య 'అఖండ 2' డిసెంబర్లో రిలీజ్ అయ్యే అవకాశముందని చెప్పారు. గతంలో 'అఖండ' కూడా డిసెంబర్ నెలలో వచ్చి బ్లాక్‌బస్టర్ కావడంతో ఆ సెంటిమెంట్ 'అఖండ 2'కి కూడా కలిసొస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దసరా రేసు నుంచి బాలయ్య తప్పుకోవడంతో పవన్ కళ్యాణ్ 'ఓజీ'లో సింగిల్‌గా వస్తున్నారు. నందమూరి బాలకృష్ణ చేతిలో మరో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. గోపీచంద్ మలినేనితో ఓ హిస్టారికల్ మూవీ చేయనున్న ఆయన, క్రిష్ జాగర్లమూడితో 'ఆదిత్య 369' సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు.

# చిన్నప్పుడు అనాథాశ్రమంలో ఉన్నా..



'హలో'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ . మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్, అలనాటి హీరోయిన్ లిస్సి దంపతులకు జన్మించిన కళ్యాణి ప్రియదర్శన్ న్యూయార్క్‌లో ఆర్కిటెక్చర్ డిగ్రీ చేసింది. ఇండియా వచ్చాక నటనపై ఆసక్తితో తన డిగ్రీని పక్కనబెట్టి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన జర్నీని మొదలుపెట్టి పలు చిత్రాల్లో నటించింది. ఆమె నటించిన మలయాళ చిత్రం 'ఆంటోనీ' తెలుగులోనూ మంచి విజయం అందుకుంది. తాజాగా ' లోక చాప్టర్ 1 : చంద్ర'తో ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆమె అద్భుత నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. 'చంద్ర' పాత్రలో ఒదిగిపోయిన కళ్యాణి సాధారణ కమర్షియల్ పాత్రలకు భిన్నంగా ఫైట్స్ చేసి తనలోని మరో కోణాన్ని చూపించింది. ఎమోషన్స్, యాక్షన్స్ సీన్స్‌లో అద్భుతంగా నటించి ఇండియన్ తొలి సూపర్ ఉమెన్ హీరోగా నిలిచింది. ఈ నేపథ్యంలోనే వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి అనేక విశేషాలు షేర్ చేసుకుంది.

'మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నైలో పుట్టి పెరిగా. అమ్మానాన్న ఇండస్ట్రీకి చెందినవారు కాబట్టి చిన్నప్పుడు సెలవులు వస్తే వాళ్లతో కలిసి షూటింగులకి వెళ్లేదాన్ని. అప్పుడే నాకు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చదువు పూర్తయ్యాకే సినిమాల్లోకి రావాలని నాన్న గట్టిగా చెప్పడంతో న్యూయార్క్‌లో ఆర్కిటెక్చర్ కోర్సు పూర్తి చేసి ఆ తర్వాత ఇండస్ట్రీలో అడుగుపెట్టా. అలా 2017లో 'హలో' అనే తెలుగు చిత్రంలో హీరోయిన్‌గా అవకాశమొచ్చింది. ఇప్పటివరకు నేను సరదా పాత్రలే చేయగా.. 'కొత్తలోక'లో మొదటిసారి యాక్షన్ సీక్వెన్స్ చేశారు. ఈ సినిమా కోసం ఆర్నెల్లు ట్రైనింగ్ తీసుకున్నాను. ఇండస్ట్రీలో కొనసాగాలంటే శరీరాకృతి మెయింటైన్ చేయాలి. అందుకే ఫిట్‌గా ఉండేందుకు రోజూ గంటన్నరసేపు ఎక్సర్‌సైజ్ చేస్తా. అరగంట సేపు గోల్ఫ్ ఆడతాను. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ సల్మాన్ బెస్ట్ ఫ్రెండ్. ఐదేళ్ల క్రితం మేమిద్దరం కలిసి 'వరణే అవశ్యముంద్' చిత్రంలో నటించాం. అప్పటినుంచి మంచి స్నేహితులయ్యాం. నాకు ఏ కష్టమొచ్చినా, సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్ సల్మాన్‌కే చేస్తాం. మేమిద్దరం కలిశామంటే చిన్నపిల్లల్లా మారిపోయి అల్లరి చేస్తుంటాం' మా పూర్వీకులది కూర్గ్ ప్రాంతం. నాకు ఖాళీ దొరికితే అక్కడికి వెళ్లి కాఫీ తోటల్లో ఎంజాయ్ చేస్తుంటా. విదేశాల్లో అయితే సియోల్ ప్రాంతం చాలా ఇష్టం. అక్కడికి మళ్లీ మళ్లీ వెళ్లాలనిపిస్తుంటుంది. నాకు ఫుడ్ అంటే చాలా ఇష్టం. కళ్లముందు ఐటెమ్స్ కనిపించాయంటే అస్సలు ఆగలేను. ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్తే బిర్యానీ, పానీపూరీ కుమ్మేస్తా. అరటిపండు పాయసం అంటే చాలా ఇష్టం. నా దృష్టిలో అందం అంటే పైకి కనిపించేది కాదు. ఆత్మవిశ్వాసమే అసలైన అందం. నా ఫేవరెట్ హీరోయిన్స్ సాయిపల్లవి, మంచు వారియర్, శోభన, అలియాభట్. నాకు ఓ తమ్ముడు ఉన్నాడు. వాడిపేరు సిద్దార్థ్. ఎంత ఆస్తి ఉన్నా జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశంతో అమ్మానాన్న మా ఇద్దరిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారు. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నాం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది' అని చెప్పుకొచ్చింది కళ్యాణి ప్రియదర్శన్.

# సెన్సేషనల్ రికార్డ్..

యంగ్ హీరో తేజ సజ్జా వరుస విజయాలతో ఓవర్సీస్‌లో అరుదైన రికార్డ్ సాధించాడు. హనుమాన్ తర్వాత తాజాగా విడుదలైన మిరాయ్ కూడా 2.5 మిలియన్ డాలర్స్ వసూళ్లు రాబట్టింది. దీంతో ప్రభాస్ (సలార్, కల్కి), ఎన్టీఆర్ దేవర)ల సరసన తేజ నిలిచాడు. వరుసగా రెండు సినిమాలతో ఈ మార్క్ దాటిన మూడో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. పాన్ ఇండియా రేంజ్‌లో దూసుకెళ్తున్న తేజ, భారీ బడ్జెట్లు, స్టార్ డైరెక్టర్ల అవసరం లేకుండానే కంటెంట్‌తోనే స్టార్ రేంజ్ వసూళ్లు సాధించగలమని నిరూపించాడు. యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ' మిరాయ్ ' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా



ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీలో రితికా నాయక్, మంచు మనోజ్, శ్రియ, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. పాన్ ఇండియా చిత్రంలో రిలీజైన 'మిరాయ్' ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.27.2 కోట్లు వసూలు చేసింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ మూవీ ఫస్ట్ వీక్‌లో రూ.112.10 కోట్లు వసూలు చేసింది. రెండో వారంలోనూ తన ప్రభావం చూపిస్తూనే ఉంది. ఇందులో తేజ, మంచు మనోజ్ యాక్టింగ్,, ఇద్దరి మధ్య వచ్చే యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్‌కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. 'మిరాయ్' తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఓవర్సీస్‌లోనూ దుమ్మురేపుతోంది. నార్త్ అమెరికాలో తాజాగా 2.5 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి ఎంటరై అరుదైన ఘనతని అందుకుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. యూఎస్ బాక్సాఫీస్ వద్ద 'మిరాయ్' దూసుకుపోతోందని, ప్రేక్షకుల ప్రేమ, అభిమానంతో నార్త్ అమెరికాలో 2.5 మిలియన్ డాలర్ల కలెక్షన్లు దాటి 3 మిలియన్ డాలర్ల మార్క్ దిశగా పయనిస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. ఈ మార్క్‌తో తేజ సజ్జా అరుదైన రికార్డుని తన ఖాతాలో వేసుకోవడమే కాకుండా ప్రభాస్ జూనియర్ ఎన్టీఆర్‌ల సరసన నిలిచాడు. సలార్, కల్కి చిత్రాలతో ప్రభాస్ ఓవర్సీస్ బ్యాక్ టు బ్యాక్ 2.5 మిలియన్ డాలర్ల కలెక్షన్లు రాబట్టాడు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా ఆర్‌ఆర్‌ఆర్, దేవర చిత్రాలతో ఈ ఘనత అందుకున్నాడు. ఇప్పుడు యంగ్ హీరో అయిన తేజ కూడా ఆ రికార్డును అందుకోవడం విశేషం. గతంలో ' హనుమాన్ ' చిత్రం ఓవర్సీస్‌లో 2.5 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువగా వసూళ్లు రాబట్టగా ఇప్పుడు 'మిరాయ్' కూడా ఆ మార్క్ దాటింది. బ్యాక్ టు బ్యాక్ హిట్లతో తేజకి ఓవర్సీస్ మార్కెట్ భారీగా పెరిగిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. సినీ ఇండస్ట్రీని దశాబ్దాలుగా ఏలుతోన్న పెద్ద పెద్ద స్టార్లకే సాధ్యం కాని రికార్డును ఓ యంగ్ హీరో అందుకోవడం విశేషమనే చెప్పాలి. సరైన కంటెంట్ ఉంటే హీరో ఎవరన్నది పట్టించుకోమని 'మిరాయ్' ద్వారా ప్రేక్షకులు టాలీవుడ్‌కి ఓ క్లారిటీ ఇచ్చినట్లయింది.

# మీ అక్కని అవమానిస్తే స్పందించవా..

తెలుగు సినీ ఇండస్ట్రీలో మంచు లక్ష్మి , సీనియర్ జర్నలిస్టు వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. మంచు లక్ష్మి స్వీయ నిర్మాణంలో ఆమె తండ్రి మోహన్‌బాబుతో కలిసి నటించిన 'దక్ష' సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూలో సీనియర్ సినీ జర్నలిస్ట్ వీఎస్ఎన్ మూర్తి వేసిన ప్రశ్నపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మీరు 50 ఏళ్లకు దగ్గరవుతోన్న మహిళ, 12 ఏళ్ల కూతురు ఉండి ఇలాంటి డ్రెస్సులు వేసుకోవడంపై మీరెలా స్పందిస్తారని జర్నలిస్టు అడగ్గా..



'ఇలాంటి ప్రశ్న అడగడానికి మీకెంత ధైర్యం. ఇదే ప్రశ్న మహేశ్‌బాబుని అడగ్గలరా.. మీకు మహిళలంటే అంత చులకనా... జర్నలిస్టు అయిండి ఇలాంటి ప్రశ్న వేస్తే మిమ్మల్ని చూసి జనాలు కూడా నేర్చుకుంటున్నారు' అంటూ మంచు లక్ష్మి లెఫ్ట్ అంట్ రైట్ ఇచ్చి పడేసింది. అంతటితో ఆగకుండా ఆయనపై ఫిల్మ్ ఛాంబర్‌కి ఫిర్యాదు చేసింది. ఆ జర్నలిస్ట్ తనను బాడీ షేమింగ్ చేశాడని, తనను అవమానించేలా, తన ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ప్రశ్నలు వేశాడని, ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో కోరారు. ఈ విషయంలో మంచు లక్ష్మికి చాలమంది సపోర్ట్ చేస్తున్నారు.

అప్పట్లో మా అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్ మీడియాతో ఎందుకులే అని కేసులు తీసేశారు. ఇప్పుడు నేను ఇదే మా అసోసియేషన్ ను అడుగుతున్నా. మంచు లక్ష్మి గురించి నీచంగా మాట్లాడిన జర్నలిస్టుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు. మా ప్రెసిడెంట్‌గా ఉన్న మంచు విష్ణు ఏం చేస్తున్నాడు. ఆయన అక్కకే ఇలాంటి పరిస్థితి వస్తే మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి?. మంచు లక్ష్మి ఫిర్యాదు చేసినా ఫిల్మ్ ఛాంబర్ ఇప్పటివరకు స్పందించలేదు. గతంలో సమంత, నాగచైతన్య గురించి వేణుస్వామి ఏదో అంటే జర్నలిస్టులు కంప్లైంట్ చేసి ఆయన క్షమాపణలు చెప్పేవరకు ఊరుకోలేదు. మరో సందర్భంలో యాంకర్ సుమతో క్షమాపణలు చెప్పించుకున్నారు.

# కొత్త జోనర్‌లోకి ఎంట్రీ!



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని త్వరలో 'ఆంధ్రా కింగ్' మూవీతో ప్రేక్షకుల్ని అలరించేందుకు రాబోతున్నాడు. ఇటీవల కాలంలో సరైన హిట్ లేని రామ్ తాజా చిత్రంపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. ఇందులో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. ఈ చిత్రం తర్వాత రామ్ చేయబోయే ప్రాజెక్టుపై తాజాగా క్లారిటీ వచ్చింది. రామ్ ఇప్పటివరకు లవ్, యూత్, ఫ్యామిలీ, యాక్షన్ జోనర్లో మాత్రమే నటించగా తొలిసారి హారర్ జోనర్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆర్కా మీడియా వర్క్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న ఈ సినిమాకు కిశోర్ అనే కొత్త దర్శకుడు పరిచయం కానున్నాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్, అన్నీ అనుకున్నట్లే జరిగితే వచ్చే ఏడాది ఆరంభంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం తెలుగులో హారర్ జోనర్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. చానాళ్లుగా హిట్ లేని బెల్లంకొండ శ్రీనివాస్ ఇటీవల 'కిష్కింధపురి' అనే హారర్ చిత్రంతో వచ్చి సూపర్‌హిట్ అందుకున్నాడు. ఈ చిత్రం కేవలం మూడు రోజులోనే బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల్లోకి ఎంటరైంది. ఈ నేపథ్యంలోనే రామ్ కూడా హారర్ జోనర్ తనకు కలిసొస్తుందని నమ్ముతున్నాడట 2006లో 'దేవదాస్' సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రామ్, మొదటి సినిమాతోనే మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఆ తర్వాత 'జగడం', 'మస్కా', 'రెడీ' లాంటి చిత్రాలతో యూత్ హీరోగా పేరుపొందాడు. 2011లో వచ్చిన 'కందిరీగ' ఆయన కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా మారింది. ఆ తర్వాత 'ఎందుకంటే ప్రేమంటా', 'ఒంగోలు గిత్త', 'పండగా చేస్కో' చిత్రాలతో ఓ మోస్తరు హిట్లు అందుకున్నాడు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' రామ్ కెరీర్‌లో మాస్ ఇమేజ్ పెంచిన బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీనికి పూరీ జగన్నాథ్ దర్శకుడు. ఆ తర్వాత 'రెడ్', 'ది వారియర్', 'స్కంద' వంటి చిత్రాల్లో యాక్షన్ యాంగిల్‌ని చూపించినా ప్రేక్షకులు పట్టించుకోలేదు.

ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో రామ్ కొత్త లుక్‌లో కనిపించబోతున్నారని సమాచారం. స్టైలిష్‌గా, మాస్ పంచ్‌లతో నిండిన ఈ సినిమా పొలిటికల్ టచ్‌తో సాగేలా తెరకెక్కుతుందని టాక్. అందుకే ఆంధ్రా కింగ్ సినిమా రామ్ కెరీర్‌లో మరో మైలురాయిగా మారబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ చిత్రం కోసం రామ్

ఓ పాట రాసి స్వయంగా పాడటం విశేషం. ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గ కాగా.. ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తోందని టాలీవుడ్ కోడై కూస్తోంది. గతంలోనూ రామ్‌పై అనేకసార్లు డేటింగ్ వార్తలొచ్చినా ఆయన కొట్టిపారేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,